Dr. Lankapalli Bullayya College of Engineering (for Women)
(Sponsored by The Society for Collegiate Education, Visakhapatnam, A.P.)
Affiliated to Andhra University & Approved by AICTE
D.No. 52-14-75, Resapuvanipalem, Visakhapatnam-530 013. A.P.
Tel : +91 891 2703293, 2703296 / Fax : +91 891 2714423,
E-mail : lbcenggprincipal@gmail.com Website : www.bullayyacollege.info

**8km Trek on occasion of International Women's Day 2019**
**09-03-2019**
**Organized by**
**Dr.Lankapalli Bullayya College of Engineering, Visakhapatnam**
**In association with**
**Visakha Trekking and Sports Association, Visakhapatnam.**
**From Madhavadhara Foothill to Simhachalam and back**



Students of Dr. Lankapalli Bullayya College of Engineering for Women participating in the Event.



# మాధవధార కొండపై ఉత్సాహంగా ట్రెక్కింగ్

ట్రెక్కింగ్‌కు బయలుదేరి వెళ్తున్న మహిళలు

ట్రెక్కింగ్‌లో పాల్గొన్న మహిళలు

**సీతంపేట/మురళీనగర్, మార్చి 9:** అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా శనివారం విశాఖ ట్రెక్కింగ్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ సహకారంతో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు మాధవధార శ్రీ మాధవస్వామి దేవస్థానం నుంచి సింహాచలం దేవస్థానం వరకు, అక్కడి నుంచి తిరిగి మాధవస్వామి దేవాలయం వరకు మెట్ల మార్గంలో దాదాపు ఏడు కిలోమీటర్ల మేర ట్రెక్కింగ్ నిర్వహించారు. కేవలం మహిళల కోసం ఉదయం 6.30 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో దాదాపు వందమంది సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణను పాటిస్తూ మార్గంలో కనిపించిన వ్యర్థాలను తొలగిస్తూ ఆద్యంతం వినోదాత్మకంగా సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల నైపుణ్యాభివృద్ధి కేంద్ర అసిస్టెంట్ డీన్ అండ్ విశాఖ ట్రెక్కింగ్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వాడపల్లి రాధాదేవి నేతృత్వంలో ట్రెక్కింగ్ కొనసాగింది. విశాఖ ట్రెక్కింగ్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు త్రిపుర సుందరరావు, కార్యదర్శి శ్రీనివాస్‌లు తొలుత ట్రెక్కింగ్‌ను ప్రారంభించారు.

పూర్తయిన అనంతరం పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థినులను, కార్యక్రమ నిర్వాహకులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్, డైరెక్టర్ డాక్టర్ కె.సత్యనారాయణ అభినందించారు.

1 News paper clipping regarding the event



బుల్లయ్య కళాశాల విద్యార్థినుల

ట్రెక్కింగ్

ట్రెక్కింగ్‌లో భాగంగా మెట్ల మార్గంలో ఉన్న సత్తెమ్మ ఆలయం వద్ద విద్యార్థినులు, అధ్యాపకులు

మెట్ల మార్గం గుండా ట్రెక్కింగ్ చేస్తున్న విద్యార్థినులు

2 **Newspaper article regarding the event**